ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 218    బుధవారం 19 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## భట్టీ ఉగ్ర నెట్‌వర్క్ భూస్థాపితం

### దాడుల ప్రణాళిక భగ్నం చేశాం: అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 18)

ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ ఉగ్రవాద ముఠాను భూస్థాపితం చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. "షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది. ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్లు నిర్వహించాయి. ▶2లో

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం

### చంద్రబాబు విజన్ వల్లేనన్న మంత్రి లోకేశ్

### నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి దేశంలో 2వ స్థానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కేవలం 24 నెలల వ్యవధిలోనే రాష్ట్రం 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని ఆయన వెల్లడించారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పారదర్శక పాలన, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని వివరించారు. రాష్ట్రం వేగంగా ▶2లో



## పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు..

### రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!

### ఇప్పటివరకూ ఇదే అత్యధిక కార్పస్

### పొదుపు ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లకు నిధుల మళ్లింపు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 18)

పీఎం కేర్స్ ఫండ్ నిధులు సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ నిధి మొత్తం విలువ రూ. 8,452.07 కోట్లకు వృద్ధి చెందింది. పెట్టుబడి వ్యూహాల్లో తీసుకొచ్చిన మార్పుల కారణంగానే ఈ స్థాయిలో వృద్ధి నమోదైందని తాజా ఆడిట్ నివేదికలు ▶2లో

## బీసీ రిజర్వేషన్లపై కేసులు వేస్తే

# చరిత్రహీనులే



- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరణ
- మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక ఇకపై ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహణ
- గత ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని చంద్రబాబు విమర్శ
- రాష్ట్రంలో జిల్లా ప్రజా పరిషత్‌ల సంఖ్యను 13 నుంచి 28కి పెంచాలని నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణపై ఎవరైనా కోర్టుకు వెళ్లి కేసులు వేస్తే, వారు చరిత్రహీనులుగా మిగిలిపోతారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవాలని చూసే శక్తులను ప్రజానీకం, చరిత్ర క్షమించవని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, తమ ప్రభుత్వ లక్ష్యాలను సవివరంగా ప్రకటించారు.

**కూటమి కేబినెట్ కీలక నిర్ణయాలు :** బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం రాష్ట్ర మంత్రివర్గం మూడు కీలక నిర్ణయాలు తీసుకుందని చంద్రబాబు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీంతో పాటు, పట్టణాల్లో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించామని, ఇది 'ఆయారాం గయారాం' రాజకీయాలకు తెరదించి, సుస్థిరమైన పాలనకు దోహదపడుతుందని వివరించారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రంలోని 28 జిల్లాలకు అనుగుణంగా ▶మిగతా 2లో



## దేవాలయ ఉద్యోగాల్లో రాయలసీమకు అన్యాయం జరగలేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అర్చకులు, వేద పండితుల నియామకాల్లో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల భర్తీ చేసిన మొత్తం 344 పోస్టుల్లో ఏకంగా 172 పోస్టులను రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన దేవాలయాల్లోనే నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు.శాసనసభలో దేవాలయాల్లో పోస్టుల భర్తీకి సంబంధించి సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి వివరంగా సమాధానమిచ్చారు. ఈ ఉద్యోగాల నియామక ప్రక్రియలో ఎలాంటి జోనల్ విధానం అమల్లో లేదని స్పష్టం చేశారు. శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, ▶2లో

## ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

'అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరఫున జనసేన బలమైన గొంతు వినిపించాలి. సభలో ప్రతి నిమిషం విలువైనదే. ప్రజల సమస్యలను, ఇబ్బందులను సభ ముందుకు తీసుకురావాలి. చర్చల్లో జనసేన ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలి' అని మంత్రి, జనసేన శాసనసభాపక్ష ఉప నాయకుడు నాదెండ్ల మనోహర్ సూచించారు. ఆయన సోమవారం జనసేన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జ్వరం తీవ్రంగా ఉన్నందువల్ల శాసనసభకు హాజరుకాలేకపోతున్నారని, ఆయన సూచనలు అనుసరిస్తూ సభా కార్యక్రమాల్లో ▶2లో



## వైకాపా వల్లే అమరావతి వ్యయం 25% పెరిగింది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

వైకాపా ప్రభుత్వం 2019-24 మధ్య రాజధాని అమరావతి పనులు చేపట్టకుండా నిలిపేసిన కారణంగా ఇప్పుడు పునఃప్రారంభిస్తున్న పనుల నిర్మాణ వ్యయం 25% పెరిగిందని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాజధానిలో 119 ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రతిపాదించి 103 ప్రాజెక్టులకు లెటర్ ఆఫ్ అప్రూవల్స్ జారీ చేశామని, 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇందులో ఇప్పటికే



## 'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టు.. భారత్‌ను చూసి నేర్చుకోవాలన్న ట్రంప్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 18)

దేశంలో ఎన్నికల సంస్కరణల కోసం తాను ప్రతిపాదించిన 'సేవ్ అమెరికా చట్టం' ఆమోదం పొందడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎన్నికల వ్యవస్థను ఉదాహరణగా చూపారు. అమెరికా ఫెడరల్ ఎన్నికలలో ఓటు వేయడానికి కఠినమైన ఫోటో గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ), పౌరసత్వ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు.సోమవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "గుర్తింపు కార్డు లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ▶2లో

## 'హే రామ్.. పోలీసు వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లా?'



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

'హే రామ్..! పోలీసు వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లా.. రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళుతున్నారు?' అని సీఎం చంద్రబాబును మాజీ ముఖ్యమంత్రి జగన్ సోమవారం 'ఎక్స్'లో ప్రశ్నించారు. 'అక్రమాలను అడ్డుకోవాల్సిన పోలీసు యంత్రాంగంతోనే అక్రమాలు చేయిస్తుంటే ఇక ప్రజలు ఎవరిని నమ్మాలి' అని వ్యాఖ్యానించారు. 'అద్దంకి మండలం శంఖవరప్పాడు వద్ద ఇద్దరు ఎస్సైల వాహనంలో గంజాయి, మద్యం దొరకడాన్ని ఒక ఘటనగా కొట్టిపారేయలేం. రెండేళ్లుగా రాష్ట్రంలో వ్యవస్థల పతనం ఫలితమే ఇది' అని విమర్శించారు. 'ఆ ఇద్దరు ఎస్సైలు ప్రైవేటు పార్టీలు నిర్వహించారని, అక్కడ మద్యం, గంజాయి వాడారని, ఆ పార్టీలో ▶2లో

## నిబద్ధతకు నిలువెత్తు రూపం వెంకయ్యనాయుడు

### కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

'జనప్రియ నేత వెంకయ్యనాయుడు.. ఉదయగిరి నుంచి ఉప రాష్ట్రపతి దాకా' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాధ, రేఖాగుప్తా, నితిన్ నబీన్, వెంకయ్యనాయుడు, రాజ్‌నాథ్‌సింగ్, దీపావెంకట్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



నిబద్ధతకు నిలువెత్తు రూపం పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. క్రమశిక్షణతో ప్రజాస్వామ్య విలువలకే వన్నె తెచ్చారని కొనియాడారు. ఢిల్లీలోని ▶2లో

## డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు గొడ్డలి పార్టీకి లేదు

- మనిషి పెరిగితే బుద్ధి రాదన్న బొత్స సత్యనారాయణ
- ఇద్దరు నేతల మధ్య మండలిలో మాటల యుద్ధం
- డీఎస్సీపై వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన ఛైర్మన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)

వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో డీఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగ యువతను మోసగించిందని మంత్రి అచ్చెన్నాయుడు విరుచుకుపడ్డారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని 2019 ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో అప్పులు చేసి శిక్షణ పొందిన అభ్యర్థుల జీవితాలతో ఆడుకుందని విమర్శించారు. అలాంటి గొడ్డలి పార్టీకి డీఎస్సీపై మాట్లాడే హక్కు లేదన్నారు. డీఎస్సీ-2025 నియామకాల అంశంపై శాసనమండలి సోమవారం దద్దరిల్లింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాల మధ్య సభలో గందరగోళ పరిస్థితి ▶2లో

## మొదటిపేజీ తరువాయి

# పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం

పారిశ్రామిక శక్తిగా ఎదుగుతుండటం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సానుకూల వాతావరణంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను అందిస్తుండటంతో, ఇప్పుడు ప్రపంచం చూపు ఏపీ వైపు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# భట్టీ ఉగ్ర నెట్‌వర్క్ భూస్థాపితం

200 మందికిపైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేసి.. భట్టీ నెట్‌వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్ద ఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా తెలిపారు.

**షహజాద్‌పై ఎన్ఐఏ కేసులు**

గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ప్రశ్నించారు. గ్యాంగ్‌స్టర్ భట్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాలవైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు. ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్.. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై ఎన్ఐఏ పలు కేసులను దర్యాప్తు చేస్తోంది.

# పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు..

స్పష్టం చేస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో రూ. 7,173.03 కోట్లుగా ఉన్న నిధులు, ఏడాది ముగిసే సమయానికి గణనీయంగా పెరిగాయి. గతంలో నిధులన్నీ అధికంగా సేవింగ్స్ ఖాతాల్లోనే ఉండగా, ఇప్పుడు మెరుగైన రాబడి కోసం వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్లకు మళ్లించారు. ప్రస్తుతం మొత్తం నిధుల్లో రూ. 6,641 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉండగా, కేవలం రూ. 605.41 కోట్లు మాత్రమే సేవింగ్స్ ఖాతాల్లో ఉన్నాయి. అంటే పీఎం కేర్స్ మొత్తం నిధుల్లో దాదాపు 92.8 శాతం ఎఫ్‌డీలలోనే ఉన్నాయి. గడిచిన ఏడాదిలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా రూ. 469.38 కోట్ల వడ్డీ లభించగా, సేవింగ్స్ ఖాతాల ద్వారా కేవలం రూ. 5.77 కోట్లు మాత్రమే సమకూరింది. వీటితో పాటు స్వదేశీ విరాళాల రూపంలో రూ. 479.04 కోట్లు, విదేశీ విరాళాల రూపంలో రూ. 92.83 లక్షలు అందాయి. వివిధ ఏజెన్సీల నుంచి మరో రూ. 324.66 కోట్ల రిఫండ్‌లు కూడా ఈ ఖాతాలో చేరాయి. కొవిడ్-19 మహమ్మారి విజృంభించిన తరుణంలో, 2020 మార్చి 27న పీఎం కేర్స్ ఫండ్‌ను ఒక పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్‌గా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విపత్కర పరిస్థితుల్లో తక్షణ ఆర్థిక భరోసా కల్పించడమే ఈ నిధి ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం ఈ ఫండ్ ద్వారా కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూతనిచ్చే 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్' పథకం కింద వ్యయం చేస్తున్నారు.

# వైకాపా వల్లే అమరావతి వ్యయం 25% పెరిగింది

నాలుగు ప్రాజెక్టులు పూర్తయ్యాయని వివరించారు. సీడ్ యాక్సెస్ రహదారిని మంగళగిరి రోడ్డుకు అనుసంధానించామని, ఇక కరకట్ట మీద రాకపోకల్ని నిలిపేసి దాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. 'రాజధాని తరహాలోనే అక్కడి 29 గ్రామాలనూ అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే రూ.904 కోట్లతో అంచనాలు రూపొందించాం. ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం' అని వివరించారు.

# 'హే రామ్.. పోలీసు వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లా?'

పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారన్న సమాచారం మరింత దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపించి, తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోండి' అని పేర్కొన్నారు.

**ఉపాధ్యాయులను ఎందుకు సస్పెండ్ చేశారు?**

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మా పార్టీ సహకారంతో దిల్లీకి వెళ్లి కేంద్ర విద్యాశాఖ మంత్రిని కోరిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను ఎందుకు సస్పెండ్ చేశారని మరో పోస్ట్‌లో సీఎం చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. సస్పెన్షన్లను ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

# నిబద్ధతకు నిలువెత్తు రూపం వెంకయ్యనాయుడు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన 'జనప్రియ నేత వెంకయ్యనాయుడు.. ఉదయగిరి నుంచి ఉప రాష్ట్రపతి దాకా' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ హిందీలో రాసిన ఈ పుస్తకం వెంకయ్య రాజకీయ జీవితాన్ని అన్నికోణాల్లో స్పృశించిందని తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. సెల్ఫ్ లాస్ట్' అనే నినాదానికి వెంకయ్యనాయుడి జీవితం ప్రతిరూపమని చెప్పారు. 'విద్యార్థి రాజకీయాల నుంచి మేమిద్దరం ఆరెస్సెస్ నుంచి ప్రేరణ పొందాం. ఇద్దరికీ భాజపా జాతీయ అధ్యక్షులుగా పనిచేసే అవకాశం లభించింది. ఎమర్జెన్సీ సందర్భంలో ప్రజాస్వామ్య రక్షణకు జైలుకెళ్లాం' అని గుర్తుచేసుకున్నారు. వెంకయ్యనాయుడు.. వాజ్‌పేయీ, మోదీ నాయకత్వాల్లో కేంద్రమంత్రిగా సేవలందించారని, తర్వాత ఉప రాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా తనదైన ముద్ర వేశారని కొనియాడారు. భాజపా అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడు చూపించిన ఆదర్శాలే తమలాంటి వారు రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తినిచ్చాయన్నారు. దిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా మాట్లాడుతూ వెంకయ్యనాయుడికి జనప్రియ నేత అనే బిరుదు కచ్చితంగా సరిపోతుందన్నారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తన ఎదుగుదల, క్రమశిక్షణకు ఆరెస్సెస్, భాజపాలే ముఖ్యకారణమని వివరించారు. పుస్తక రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వెంకయ్యనాయుడు కుమార్తె దీపావెంకట్, కోడలు రాధ ముప్పవరపు పాల్గొన్నారు.

# డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు గొడ్డలి పార్టీకి లేదు

ఏర్పడింది. ఛైర్మన్ మోషేనురాజు అధ్యక్షతన మండలి మొదటిరోజు సమావేశం ప్రారంభం కాగానే డీఎస్సీపై చర్చించేందుకు అనుమతించాలని వైకాపా ఎమ్మెల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించారు. ఆ వెంటనే వైకాపా ఎమ్మెల్సీలు మూకుమ్మడిగా ఛైర్మన్ పోడియాన్ని చుట్టుముట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ 'మెగా డీఎస్సీ, దగా డీఎస్సీ' అంటూ నినాదాలు చేశారు. కాసేపటికి పోడియం పైకి ఎక్కి ఛైర్మన్ బల్ల చరుస్తూ గందరగోళం సృష్టించారు. ఈ పరిస్థితుల నడుమ ప్రశ్నోత్తరాలను ఛైర్మన్ ప్రారంభించారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రులు చెబుతున్న సమాధానం సభలో వినిపించలేదు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు, ప్రతిపక్ష నేత బొత్స మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సభను నిర్వహించే పరిస్థితి లేక ఉదయం 10.15 గంటలకు ఛైర్మన్ వాయిదా వేశారు. మధ్యాహ్నం 12.05 గంటలకు తిరిగి ప్రారంభమైనా వైకాపా ఎమ్మెల్సీల తీరు అలాగే ఉండటంతో మరోసారి ఛైర్మన్ వాయిదా వేశారు. మధ్యాహ్నం 1.36 గంటలకు సభ సమావేశమయ్యాక మిగిలిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లుగా భావించాలని ఛైర్మన్ ప్రకటించి.. సభను మంగళవారానికి వాయిదా వేశారు.

**అచ్చెన్నాయుడు వర్సెస్ బొత్స**

డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు గొడ్డలి పార్టీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. డీఎస్సీపై చర్చకు వైకాపా సభ్యులు పట్టుబట్టి సభను అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. '2019-24 మధ్య అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వంలో బొత్స సత్యనారాయణ విద్యాశాఖ మంత్రి. ఆయన హయాంలో డీఎస్సీ ప్రకటన ఇవ్వనందుకు సిగ్గుపడాలి. గొడ్డలిపార్టీ అధ్యక్షుడికి చెప్పి నోటిఫికేషన్ ఇచ్చుకోలేని 'దద్దమ్మ' ఈరోజు మండలిలో డీఎస్సీపై మాట్లాడుతున్నారు. డీఎస్సీ-2025లో ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగితే వైకాపా వారిని చెప్పాలనండి. దీనిపై మాట్లాడటానికి మేం సిద్ధం. కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే కోర్టులో వైకాపా కేసులు వేయించింది. కోర్టులు కూడా వారిని మందలించాయి' అని విమర్శించారు. డీఎస్సీ నియామకం పుస్తకాన్ని చూపుతూ.. 'దీన్ని వారికి పంపిస్తాం. చదువుకోవాలని చెప్పండి. ఛైర్మన్‌గా మీరు బీఏసీ సమావేశానికి వారిని పిలిచి చర్చ పెట్టండి. నాలుగు రోజులూ డీఎస్సీపైనే చర్చ పెట్టండి. గొడ్డలిపార్టీ అనుమానాలన్నింటికీ సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధం. కష్టపడి చదివి ఉద్యోగాలు పొందినవారు వైకాపా చేస్తున్న విమర్శలతో అవమానాన్ని భరించలేకపోతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. బొత్స దద్దమ్మ అంటూ అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై అధికార, ప్రతిపక్షాల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడిచింది.

# దేవాలయ ఉద్యోగాల్లో రాయలసీమకు అన్యాయం జరగలేదు

కాణిపాకం వంటి సీమలోని ప్రముఖ క్షేత్రాల్లో ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రాంతంతో సంబంధం లేకుండా కేవలం వేద, ఆగమ పరిజ్ఞానం, అర్హత, ప్రతిభకే ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి వివరించారు. ఎంపిక విధానం అత్యంత పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో ఇంటర్వ్యూలన్నింటినీ వీడియో రికార్డింగ్ చేయించామని పేర్కొన్నారు. రాయలసీమ జోన్-4 పరిధిలో ఇంకా ఖాళీగా ఉన్న 147 పోస్టులను కూడా త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు.

# 'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టు.. భారత్‌ను చూసి నేర్చుకోవాలన్న ట్రంప్

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈ మధ్య నన్ను ప్రశ్నించారు" అని ట్రంప్ అందులో పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన భారత సార్వత్రిక ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ.. 64.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, వారిలో ప్రతి ఒక్కరూ ఫొటో గుర్తింపు కార్డు చూపించారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన వారు ఒక శాతం కంటే తక్కువేనని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "మనం తక్షణమే 'సేవ్ అమెరికా చట్టాన్ని' ఆమోదించాలి" అని ట్రంప్ పిలుపునిచ్చారు. 'సేఫ్గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబిలిటీ యాక్ట్'గా పిలిచే ఈ బిల్లు ప్రకారం, ఫెడరల్ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవడానికి పౌరసత్వానికి సంబంధించిన పత్రాలను సమర్పించాలి. ఓటు వేసేటప్పుడు తప్పనిసరిగా ఫొటో ఐడీ చూపించాలి. మెయిల్-ఇన్ ఓటింగ్‌పై కూడా కఠిన నిబంధనలు ఉంటాయి. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో ఆమోదం లభించినా, సెనెట్‌లో మాత్రం ముందుకు కదల్లేదు. ప్రస్తుతం సెనెట్ విరామంలో ఉంది.

భారత్, బ్రెజిల్ వంటి దేశాలు ఓటర్ గుర్తింపును బయోమెట్రిక్ లేదా ఇతర ధ్రువీకరణ వ్యవస్థలతో అనుసంధానించాయని, కానీ అమెరికాలో మాత్రం పౌరసత్వం విషయంలో స్వీయ ధ్రువీకరణపైనే ఆధారపడుతున్నామని వైట్ హౌస్ గతంలోనే పేర్కొంది. ఎన్నికల సమగ్రతను కాపాడటానికి ఈ సంస్కరణలు అవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు.

# ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

పాల్గొందామని చెప్పారు. శాసనసభా పక్ష సమావేశాన్ని పార్టీకి చెందిన మరో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబుతో కలిసి మంత్రి నాదెండ్ల నిర్వహించారు. 'మండలి సమావేశాలకు వైకాపా వచ్చినా, సభ సజావుగా జరగకుండా అడ్డుకోవడమే వారి ఉద్దేశంగా కనిపిస్తోంది. అక్కడ కూడా ప్రజాసమస్యల్ని ప్రస్తావించాలి' అని మనోహర్ సూచించారు.

**ప్యానల్ స్పీకర్ల నియామకం**

ప్యానల్ స్పీకర్లుగా ఆరుగురు ఎమ్మెల్యేలను శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సోమవారం ప్రకటించారు. మండలి బుద్ధప్రసాద్, వరదరాజులరెడ్డి, జ్యోతుల నెహ్రూ, విష్ణుకుమార్‌రాజు, కోళ్ల లలితకుమారి, దాసరి సుధలను నియమించారు.

# బీసీ రిజర్వేషన్లపై కేసులు వేస్తే చరిత్రహీనులే

28 జిల్లా ప్రజాపరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీలకు న్యాయం**

బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలుగుదేశం పార్టీకి ముందు, ఆ తర్వాత అని స్పష్టంగా చూడవచ్చని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తర్వాతే బీసీలకు రాజ్యాధికారం దక్కిందన్నారు. 1984లో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితోనే తాను 1995లో ముఖ్యమంత్రిగా యాక్ట్ ఆఫ్ 5 కింద బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించానని, 2013 వరకు జరిగిన అన్ని స్థానిక ఎన్నికల్లో ఇదే కోటాను అమలు చేశామని తెలిపారు. ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, దేవేందర్ గౌడ్ వంటి ఎందరో బీసీ నేతలు టీడీపీ ద్వారానే బలమైన నాయకులుగా ఎదిగారని ఉదహరించారు. ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అదే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతోందని చెప్పారు.

**గత ప్రభుత్వ ద్రోహాన్ని ఎండగట్టిన సీఎం**

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేసిందని చంద్రబాబు తీవ్రంగా ఆరోపించారు. 2019లో జీవో 176 తెచ్చి నాటకాలు ఆడారని, సుప్రీంకోర్టులో సరిగ్గా వాదనలు వినిపించకుండా బీసీల హక్కులను కాలరాశారని విమర్శించారు. జీవోలు 559, 560 ద్వారా 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను 24.15 శాతానికి తగ్గించి, తద్వారా సుమారు 16,800 బీసీ నాయకత్వ స్థానాలు కోల్పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "బీసీలకు ద్రోహం చేయటంలో వాళ్లు నెంబర్ వన్" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వం బీసీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని చంద్రబాబు ఆరోపించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, కూన రవికుమార్ వంటి వారిపై అక్రమ కేసులు బనాయించి వేధించారని గుర్తుచేశారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టడం, తోట చంద్రయ్య గొంతు కోయడం, కంచర్ల జాలయ్య, నందం సుబ్బయ్య హత్యల వంటి దారుణాలను ప్రస్తావిస్తూ.. వారు సిద్ధాంతాల కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమానించారని దుయ్యబట్టారు.

**బీసీల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళిక**

తమ ప్రభుత్వం బీసీలకు కేవలం రిజర్వేషన్లు ఇవ్వడమే కాకుండా, వారి సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. "బీసీ అంటే వెనుకబడిన వారు కాదు, అవకాశం రాక వెనుకబడిన వారు" అని అభివర్ణించారు. రాష్ట్ర జనాభాలో 50.54 శాతంగా ఉన్న బీసీల విద్య, నైపుణ్యం, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని, వారి అద్భుతమైన నైపుణ్యాలకు టెక్నాలజీని జోడించి ప్రపంచానికి పరిచయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ఎన్నికలు తక్షణావసరం**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు నిర్వహిస్తేనే 16వ ఆర్థిక సంఘం నుంచి గ్రామీణ ప్రాంతాలకు రూ.2300 కోట్లు, పట్టణ ప్రాంతాలకు రూ.1,562 కోట్ల గ్రాంట్లు వస్తాయని వివరించారు. ఇంతటి చారిత్రక సమావేశానికి వైసీపీ సభ్యులు హాజరు కాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ చారిత్రక నిర్ణయానికి సభ ఆమోదం తెలపాలని కోరుతూ, స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.

# కార్యకర్త కుటుంబానికి గౌతమ్ పరామర్శ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 18) మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంగర ఆంజనేయులు సతీమణి వాసంతి (35) అనారోగ్యం తో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన, మృతురాలి భౌతికకాయానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, యాగంటి నరేష్, వడ్లవల్లి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# వైసీపీ నాయకులు బరిగేల రత్నం జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 18) యర్రగొండపాలెం నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు కొలుకుల వైఎస్ఆర్ సీపీ నాయకులు బరిగేల రత్నం జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసిన అనంతరం నాయకులంతా రత్నం కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు మలపోగు శ్యామ్, యర్రగొండపాలెం మండల నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 18) సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని ఆలయాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా స్థానిక గ్రామస్తులు తమ గ్రామాల్లోని ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని కోరిన విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. పెద్దారవీడు మండలం తమ్మడపల్లి గ్రామంలోని శివాలయం నిర్మాణం, త్రిపురాంతకం మండలం సంఘం తాండలో శ్రీరాముల వారి దేవస్థానం నిర్మాణం, త్రిపురాంతకం మండలం చెరువుకొమ్ము తాండలో శ్రీరాముల వారి దేవస్థానం నిర్మాణం, యర్రగొండపాలెం మండలం మొగుళ్లపల్లి గ్రామంలోని శ్రీరాముల వారి దేవస్థానం నిర్మాణం కోసం అవసరమైన నిధులను మంజూరు చేసి ఆలయాల నిర్మాణం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి, ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

19.08.26 బుధవారం




## ఏసీబీ వలలో మునిసిపల్ ఇంచార్జి ఆర్ఐ నరేంద్ర

### రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడిన నరేంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో మరో అవినీతి తిమింగలం ఏసీబీకి పట్టుబడింది. రూ.15వేలు లంచం తీసుకుంటూ మున్సిపల్ ఇంచార్జి ఆర్ఐ నరేంద్ర పట్టుబడ్డారు. ఏసీబీ నెల్లూరు డిఎస్పి, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ రామకృష్ణుడు తెలిపిన వివరాల మేరకు ఒంగోలు ఇందిరా నగర్‌లో నివసించే రమేష్‌రెడ్డి, మహేష్‌లకు గతంలో రేకుల షెడ్డు ఉండేదన్నారు. దానిని ఈ మధ్యకాలంలో ఆర్‌సిసి బిల్డింగుగా మార్చుకున్నారన్నారు. దీంతో పాటుగా వారి తండ్రి టైటిల్‌ను ట్రాన్స్ఫర్ చేశారన్నారు. టైటిల్ ని ▶4లో



## వెలుగొండ ప్రాజెక్ట్ పునరావాస కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

### అధికారులతో కలిసి వివిధ లే అవుట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు

4

# రూ..1.36 కోట్ల సొత్తు స్వాధీనం

### పగటిపూట ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న ప్రకాశం జిల్లా పోలీసులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 18)



పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఒక ప్రొఫెషనల్ అంతర్రాష్ట్ర దొంగను ప్రకాశం జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు ఎస్పీని గందరగోళం చేసారు. నిందితుడి నుంచి రూ.1.03 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.15 లక్షల నగదు, రూ.18 లక్షల విలువైన ఎక్స్‌యువి 700 కారు సహా మొత్తం రూ.1.36 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సోహైల్‌ఖాన్ అలియాస్ మహమ్మద్ సమీర్ ఖాన్ అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని సొంత ఊరు బెంగళూరు కాగా, ప్రస్తుతం హైదరాబాద్‌లోని చంద్రాయనగుట్టలో నివాసముంటున్నాడు. కర్ణాటక, తెలంగాణ, అనంతపురం, పల్నాడు, కృష్ణా జిల్లాల్లో ఇతని పై పలు కేసులు నమోదయ్యాయన్నారు. ఇతరుల ఫోన్లు దొంగిలించి వాటి ఆధారంగా ద్వారా ద్విచక్ర

## స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)



స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పంచాయతీ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్ లతో మంగళవారం స్థానిక ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ఓటర్ల ఇంటింటా సర్వే ప్రక్రియ సమర్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 514 పంచాయితీలకు ఎన్నికలు జరగనుండగా, 5,847 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 10 లక్షల 70 వేల 670 ఓటర్లు ఆ పంచాయతీలో ఉన్నారని వివరించారు. ఇందు కొరకు మంగళవారం నుంచి 22వ తేదీ వరకు సర్వే జరుగుతుందన్నారు. ఈనెల 23 నుంచి 24వ తేదీ వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓటర్ల గుర్తింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. 26 నుంచి 28వ తేదీ వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ సాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల విచారణ ప్రక్రియ 29 నుంచి సెప్టెంబర్ రెండో తేదీ వరకు సాగుతుందన్నారు. సెప్టెంబర్ మూడు నుంచి ఆరో తేదీ వరకు ఓటర్ల జాబితా పరిశీలన, ధ్రువీకరించడం వంటి ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సెప్టెంబర్ 7వ తేదీన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల తుది జాబితా విడుదల చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఈ విషయాలను చేరవేయాలన్నారు. పునర్విభజనతో ఏర్పడిన నూతన డివిజన్‌లు, వార్డుల ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ▶4లో

# త్రాగునీటికి సమస్యలు రానివ్వం..!



### పైప్ లైన్ లీకేజీ, బోర్లు, మోటార్ల సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి

### 24 గంటల్లో పరిష్కరిస్తాం

### పరిస్థితిని బట్టి ట్యాంకర్లతో నీళ్లు ఇస్తాం

### తక్షణ స్పందనకు కలెక్టరేట్లో కాల్ సెంటర్

### 1077 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయండి

### జిల్లా కలెక్టర్ రాజాబాబు వెల్లడి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 18)

జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితిని, అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు, భవిష్యత్తు కార్యాచరణను మంగళవారం ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువ కురుస్తాయని నిపుణులు చెప్తున్నందున నీటి వినియోగం ఎక్కువగా ఉండే పంటలు వేయవద్దని రైతులకు ఇప్పటికే అవగాహన కల్పించామన్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను, సాగు విధానాలను రైతులకు వివరించామన్నారు. జిల్లాలో సుమారు 37 లక్షల పశువులు ఉన్నాయన్నారు. త్రాగునీటికి, పశువుల అవసరాల కోసం నీటి లభ్యత, పంపిణీ తీరును నిరంతరం పరిశీలిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో 51 రైతు సేవా కేంద్రాల పరిధిలో నీటి ▶4లో

## రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి

### పోలీసుల వాహనాల్లోని గంజాయి తరలింపు

### వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసింది జగనే

### వైసిపితో కాదు డీఎస్సీ బాధితులతో డిబేట్ కి రండి

### రాష్ట్రంలో ఏ రైతు సంతోషంగా లేరు

### మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 18)

రాష్ట్రవ్యాప్తంగా గంజాయి హల్ చల్ చేస్తుందని, ఏ ప్రాంతానికి వెళ్లిన గంజాయి యదేచ్ఛగా దొరుకుతుందని రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. ఒంగోలులోని వై వి సుబ్బారెడ్డి నివాసంలో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పోలీసుల వాహనాలలోనే గంజాయిని తరలిస్తున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో గంజాయిని కట్టడి చేశామన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి చెందిన వెలుగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్‌లను పూర్తి చేసింది జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టును ప్రారంభించిన, నీరు వదలడానికి వీలు లేకపోవడం వల్ల ఆనాడు నీరు వదలలేదన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులు మెగా డీఎస్సీ పై వైసిపితో డిబేట్ వద్దని, మెగా డీఎస్సీ బాధితులతోనే డిబేట్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షలు లేకుండానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చినట్లు కూటమి ప్రభుత్వ నాయకులే ఒప్పుకున్నారు అన్నారు. ఉద్యోగాలకు అర్హత ఉండి, వారికి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయారు అనే విషయాన్ని నిరుద్యోగులకే నేరుగా చెప్పాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఏ రైతు సంతోషంగా లేరన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. మిర్చి, మొక్కజొన్న, మామిడి, టమాట, ప్రస్తుతం పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలు లేని పంటలను కొనుగోలు చేసి, మంచి ధరలను ఇచ్చి రైతులను ఆదుకుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు పాల్గొన్నారు.

## భర్త పై దాడి.... అక్కడికక్కడే మృతి

(షణ్ముఖ వెలుగు, పిసిపల్లి, ఆగస్టు 18)

మండలంలోని మూలవారిపల్లి గ్రామానికి చెందిన మూల పుల్లారెడ్డి కుమార్తె ధనలక్ష్మి వివాహం పామూరు మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కందుల శ్రీకాంత్‌రెడ్డితో జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దాంపత్య జీవితంలో భాగంగా శ్రీకాంత్ రెడ్డి తన భార్య ధనలక్ష్మి పై అనుమానం పెంచుకుని ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. దీంతో ధనలక్ష్మి సుమారు నాలుగు సంవత్సరాల క్రితం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి తన పుట్టిన ఊరైన మూలవారిపల్లి గ్రామానికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను పోషిస్తోంది. ఈ క్రమంలో సుమారు పది రోజుల క్రితం శ్రీకాంత్ రెడ్డి మూలవారిపల్లి గ్రామానికి వచ్చి తన భార్య వద్దనే ఉంటూ, ఆమె ప్రవర్తన




పై అనుమానంతో 10.08.2026న ధనలక్ష్మి పై దాడి చేశాడు. దీంతో ధనలక్ష్మి ఫినాయిల్ తాగి కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందింది. అనంతరం 13.08.2026న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయింది. అయితే 14.08.2026న శ్రీకాంత్‌రెడ్డి ధనలక్ష్మి ఇంటికి వెళ్లి మరోసారి గొడవకు దిగాడు. దీంతో ధనలక్ష్మి తన తండ్రి పుల్లారెడ్డి, సోదరుడు మల్లికార్జునరెడ్డికి ▶4లో

## సిబిఐ వలలో మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్

### రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన శివశంకర్

### శివశంకర్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న సిబిఐ అధికారులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)




సిబిఐ వలలో భారీ అవినీతి తిమింగలం పట్టుబడింది. ప్రకాశం జిల్లా ఒంగోలులోని హోటల్ కేబి రెసిడెన్సీలో రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ హైదరాబాద్ కు చెందిన మైనింగ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ యు శివశంకర్ సిబిఐ అధికారులకు చిక్కారు. వచ్చిన ప్రాథమిక సమాచారం సిబిఐ డిఎస్పి రమణకుమార్ శుక్ల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా పరిధిలోని గ్రానైట్ క్వారీలను తనిఖీ చేసేందుకు శివశంకర్ ఒంగోలుకు విచ్చేశారు. తనిఖీలలో సోమవారం బల్లికురవ లోని గ్రానైట్ క్వారీలలో తనిఖీలు నిర్వహించారు. మంగళవారం చీమకుర్తి లోని వాసవి, గోల్డెన్ గ్రానైట్ క్వారీలను తనిఖీలు చేయవలసి ఉంది. ఈ క్రమంలో 25.06.2026 లో గ్రానైట్స్ మైండ్స్ లో జరిగిన ప్రమాదానికి సంబంధించిన విచారణలో అనుకూలమైన ఉత్తర్వులు ఇప్పించేందుకు ▶4లో

# రూ..1.36 కోట్ల సొత్తు స్వాధీనం







చేసేవాడన్నారు. ఆ బైక్‌లపై వెళ్లి పగటిపూట తాళం వేసిన ఇళ్లకు రెక్కీ నిర్వహించి దొంగతనాలు చేసేవాడన్నారు. దొంగిలించిన బంగారాన్ని హైదరాబాద్‌లోని తన అద్దె ఇంట్లో కరిగించి విక్రయించేవాడని తెలిపారు. దొంగతనం చేసిన డబ్బుతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, క్యాసినోలు ఆడి రూ.42 లక్షలు నష్టపోయినట్లు విచారణలో తెలిసిందన్నారు. విచారణలో వెలుగు చూసిన ఘటనలు 2026 జూన్ నుంచి ఆగస్టు వరకు నరసరావుపేట, మైలవరం, నూజివీడు, వినుకొండ, ఒంగోలు ప్రాంతాల్లో జరిగిన 7 దొంగతనాల కేసుల్లో ఇతని ప్రమేయం ఉందని ఆధారాలు లభించాయన్నారు. నరసరావుపేట చోరీ చేసిన సొత్తుతో రూ. 18 లక్షలతో ఎక్స్‌యువి 700 కారు కొనుగోలు చేసి, రూ.10 లక్షలు తన వద్ద ఉంచుకున్నాడన్నారు. నూజివీడు కేసులో 220 గ్రాముల బంగారం రికవరీ అయిందన్నారు. వినుకొండలో 67.8 గ్రాముల బంగారం రికవరీ చేశామన్నారు. ఒంగోలు జంద్రకేసరి నగర్, సమతా నగర్‌లలోని ఇళ్లలో దొంగతనాలకు పాల్పడగా 394.2 గ్రాముల బంగారం, రూ.5 లక్షల నగదు రికవరీ చేశామన్నారు. మళ్లీ దొంగతనం చేసేందుకు ఎక్స్‌యువి 700 కారులో ఒంగోలుకు వస్తుండగా మంగళవారం సౌత్ బైపాస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండటం చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో కేసులను ఛేదించారు.

**పోలీస్ యంత్రాంగానికి అభినందనలు**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తాలూకా ఇన్స్పెక్టర్ టి విజయ్‌కృష్ణ, ఎస్ఐ షేక్ మహమ్మద్ ఫిరోజ్, ఒంగోలు 1 టౌన్ ఎస్ఐ నాగేంద్రరావుల బృందం ఈ కేసును ఛేదించింది. ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఎస్పీ క్యాష్ రివార్డులు అందజేశారు. ఎక్కువ రోజులు బయటకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇంట్లో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.






# ఏసీబీ వలలో మునిసిపల్ ఇంచార్జి ఆర్ఐ నరేంద్ర

ట్రాన్స్ఫర్ చేసుకునేందుకు, రేకులషెడ్డును ఆర్సీసీ బిల్డింగ్‌గా మార్చుకున్నందుకుగాను పన్నుల మార్పు కోసం మునిసిపల్ ఆర్ ఐ నరేంద్రను ఈ నెల 12వ తేదీన కలిశారన్నారు. దీనికి గాను నరేంద్ర రూ.15వేలు లంచం డిమాండ్ చేశారన్నారు. రెండు రోజుల తర్వాత డబ్బులు తీసుకొని వస్తానని చెప్పిన రమేష్‌రెడ్డి మంగళవారం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా నరేంద్రను పట్టుకోవడం










జరిగిందని తెలిపారు. కేసు రిజిస్టర్ చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. గతంలో ఇతని పైన అక్రమాస్తులకు సంబంధించిన కేసులు కూడా ఉన్నాయన్నారు. గతంలో ఇతని పైన పలు ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్ట్ పునరావాస కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 18)**

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల పునరావాస కాలనీలలో మౌలిక వసతుల కల్పన పనులను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పునరావాస లే అవుట్లను క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు. మార్కాపురం మండల పరిధిలోని వేములకోట, ఇడుపూర్ 1, ఇడుపూర్ 2, గోగులదిన్నె పునరావాస కాలనీలతో పాటు పెద్దారవీడు మండలంలోని తోకపల్లి, దేవరాజుగట్టు లే-అవుట్లలో జరుగుతున్న తాగునీరు, రహదారులు, విద్యుదీకరణ, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పనులను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్దేశిత గడువులోగా అన్ని రకాల మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. లేఅవుట్లలో చేపడుతున్న అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. పునరావాస కాలనీలలో మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, వారి పునరావాస పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మార్కాపురం ఆర్డీవో బి. వెంకట శివరామిరెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అబుతాలిం, తదితరులు పాల్గొన్నారు.

# భర్త పై దాడి....అక్కడిక క్కడే మృతి

జరిగిన విషయాన్ని తెలియజేసింది. అనంతరం పుల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ధనలక్ష్మి ముగ్గురు కలిసి శ్రీకాంత్‌రెడ్డిపై కర్రలు, రోకలి బండతో దాడి చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఘటనలో శ్రీకాంత్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, నిందితులైన ధనలక్ష్మి, మల్లికార్జునరెడ్డి, పుల్లారెడ్డిలను సోమవారం సాయంత్రం 6 గంటలకు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితులను మంగళవారం కనిగిరి జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు....

# త్రాగునీటికి సమస్యలు రానివ్వం..!

ఎద్దడి తీవ్రంగా ఉంటుందని, 261 కేంద్రాల పరిధిలో మధ్య స్థాయిలో, 64 కేంద్రాల పరిధిలో తక్కువ స్థాయిలో నీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో పశువులకు నీటి కోసం 12131 బోర్లను మ్యాపింగ్ చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రధానమైన రామతీర్థం, గుండ్లకమ్మ రిజర్వాయర్లలోని నీటితో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపినట్లు చెప్పారు. ఫలితంగా ఆయా చెరువులలో సుమారు 55 శాతం నీరు ఉన్నట్లు వివరించారు. వచ్చే నెలాఖరు నాటికి నాగార్జునసాగర్ నీళ్లు వస్తాయని, వాటితో చెరువులను పూర్తిస్థాయిలో నింపుతామన్నారు. అందుబాటులో ఉన్న నీటిని కేవలం త్రాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. సాగు అవసరాలు, చేపల చెరువులకు మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పశుగ్రాసానికి ప్రస్తుతం ఇబ్బంది లేదని, భవిష్యత్తులోనూ ఈ విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటినుంచే చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**1077 టోల్ ఫ్రీ నెంబర్**

తాగు, పశుపోషణకు నీరు రాకపోయినా, బోర్లు, మోటార్ల సమస్యలు తలెత్తినా తక్షణమే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. దీనికోసం కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నంబరుతో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఇది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందన్నారు. అవసరమైతే 24 గంటలూ పనిచేసేలా చూస్తామన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే అధికారులు 24 గంటల్లోనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. పరిస్థితిని బట్టి ప్రత్యామ్నాయంగా టాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో జాలమ్మ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధం కావాలి



వద్ద నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియపై ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని లిఖితపూర్వకంగా దస్త్రాల్లో పొందుపరచాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, ఉద్యోగులను నియమించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమర్ధంగా నిర్వహించాలని చెప్పారు. కోర్టు కేసులో ఉన్న వాటిని మినహాయించి, మిగిలిన వాటిల్లో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో 50 డివిజన్‌లు ఉండగా డీలిమిటేషన్ ద్వారా 62 డివిజన్‌ల ఏర్పాటుకు జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో స్వల్ప మార్పు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ బాక్స్ లు సమకూర్చుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఆర్‌ఓ లు, ఏఈఆర్‌ఓ లను నియమించుకోవాలన్నారు. సెప్టెంబర్ మూడవ తేదీ నాటికి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయాలన్నారు. కందుకూరులో ప్రస్తుతం 30 వార్డులు ఉండగా, డీలిమిటేషన్ ద్వారా 10 వార్డులు ఆదనం కానున్నాయన్నారు. చీమకుర్తిలో 20 వార్డులుఉండగా, డీలిమిటేషన్ ద్వారా 22కు పెరిగే అవకాశం ఉన్నందున అందుకు సరిపడా బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకోవాలన్నారు. దర్శిలో డీ లిమిటేషన్ ద్వారా 20 నుంచి 28 వార్డులకు, అద్దంకిలో 20 నుంచి 32 వార్డులకు పెరుగుతుందన్నారు. ఆ మేరకు అధికారులు సంసిద్ధం కావాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిని ఎం.అనుపమ, జడ్పీ డిప్యూటీ సీఈఓ బాలమ్మ, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, దర్శి కమిషనర్ అర్జున్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐ వలలో మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్





లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి మంగళవారం ఉదయం 6 గంటలకు సిబిఐ నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ లో గ్రానైట్ యాజమాన్యం నుండి రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టు పడ్డారు. ఈ కేస్ కింద హైదరాబాద్ కు చెందిన మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్ తో పాటుగా శిద్దా వెంకట సురేష్ కుమార్, ఏ. సురేష్ రెడ్డి లను సిబిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు

## ఒంగోలు అభివృద్ధికి దోహదపడిన వారిని గుర్తించండి

### సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పివి శేషయ్య



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 18)

ఒంగోలు నగర 150 ఏళ్ల చరిత్రను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా, నగర అభివృద్ధికి దోహదపడిన వ్యక్తులు, సంస్థలు, ప్రజా ఉద్యమాలను గుర్తించాలన్నారు. 1876లో సుమారు 9 వేల జనాభాతో చిన్న గ్రామంగా ఉన్న ఒంగోలు దశలవారీగా పట్టణంగా, గ్రేడ్-1 మున్సిపాలిటీగా, అనంతరం కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిందన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత కలెక్టరేట్, జిల్లా కోర్టు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు ఏర్పడటంతో నగరం విస్తరించిందని తెలిపారు. 1972లో ప్రకాశం జిల్లా ఏర్పడిన తర్వాత ఒంగోలు జిల్లా కేంద్రంగా మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. నేడు 50 డివిజన్లు, సుమారు మూడు లక్షల జనాభాతో నగరం విస్తరించినా, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందలేదని పీవీ శేషయ్య విమర్శించారు.

ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, 150 ఏళ్ల ఒంగోలు అభివృద్ధికి తోడ్పడిన ప్రధానంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన వివిధ సంస్థలను ఇందులో భాగస్వాములు చేయాలని సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవకృపావరం

### స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్

(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఆగస్టు 18)

బాల్య వివాహాలు నిర్వహించిన అందుకు ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవకృపావరం అన్నారు. మండలంలోని ఆర్కేపల్లి గ్రామంలో మంగళవారం దాసరి హరి నారాయణ 16 సంవత్సరాల అమ్మాయికి బాల్య వివాహం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ఐసీడీఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కుటుంబ సభ్యులకు బాల్య వివాహం నిర్వహించ కూడదు అని అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు బాల్య వివాహాలపై కఠినమైన చట్టాలు తీసుకువచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు అమ్మాయి కనీస వయస్సు 18 సంవత్సరాలు అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపినట్లయితే



అబ్బాయికి 2 సంవత్సరాల జైలు శిక్ష, 1 లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. తెలిసి తెలియని వయసులో పిల్లలకు వివాహాలు జరిపి వారి జీవితాలను నాశనం చేయవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో వివాహాలు జరపడం వల్ల పిల్లల్లో అనేక మార్పులు సంభవించి బలహీనపడటం, పుట్టే బిడ్డ ఎదుగుదల లేక ప్రాణాపాయ స్థితిలో చేరుకుంటారని వారు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు లేదా పోలీస్ శాఖ వారికి లేదా ఐసిడిఎస్ శాఖ లేదా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు గాని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి గుర్రం బాబు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పి మస్తాన్‌రావు, అంగన్వాడి కార్యకర్తలు రమణమ్మ, అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సీసీరోడ్డుకు శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 18)

మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమం డిప్యూటీ ఎంపీడీఓ గొట్టిపాటి రాఘవరావు, పంచాయితీ రాజ్ ఏఈ మహంకాలయ్య, ఎంపీటీసీ వన్నెబోయిన అంకమ్మ, మాజీ సర్పంచ్ పల్లెపోగు వరాలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండలపరిషత్ నిధులతో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తర్లుపాడు గ్రామంలో రెండు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గ్రామాల్లో రోడ్ల సౌకర్యాన్ని మెరుగుపరిచి, ప్రజల రాకపోకల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీసీల సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం 34 శాతం రిజర్వేషన్ పై జూలకంటి హర్షం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 18)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. హామీలు ఇవ్వడమే కాకుండా వాటిని అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు చూపే చిత్తశుద్ధి ఆదర్శప్రాయమన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు చెప్పారని.., అదే సిద్ధాంతాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు. 2024 కూటమి గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ 24.5 శాతానికి తగ్గించగా .. దాదాపు 17 వేల మంది బీసీ వర్గాల వారు నాయకత్వానికి దూరమయ్యారని వాపోయ్యారు. ఆనాటి పరిస్థితుల నుంచి పరిష్కారం చూపుతూ.. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత, సాధికారత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు స్పష్టమైన రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతోందని జూలకంటి పునరుద్ఘాటించారు.

## ఊపిరి కోసం పోరాడుతున్న పసికందు ప్రాణం నిలిపేందుకు తపిస్తున్న మానవతావాది, పాలకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, కారంచేడు, ఆగస్టు 18)



కాలం ఎంత బలీయ మైనదో.. పురిట్లోనే ఆ పసిగుడ్డు ను ప్రాణాంతక స్థితిలోకి నెట్టేసింది. కారంచేడు గ్రామానికి చెందిన పేద బిసి యాదవ కులానికి చెందిన మద్దెన పవన్ కుమార్, కొత్తగొర్ల నాగలక్ష్మి దంపతులకు 8 నెలలకే పుట్టిన ఆ చిన్నారి లోకాన్ని చూడకముందే ఐసియు బెడ్ పై ఊపిరి కోసం కొట్టుమిట్టాడుతుంది. కళ్ళముందే కరిగిపోతున్న బిడ్డను చూసి గుండెలు పగిలేలా రోదించటం తప్ప ఆ పేద తల్లిదండ్రులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. వేలల్లో కాదు... లక్షల్లో ఖర్చు అయ్యే కార్పొరేట్ వైద్యం ఆ పేద కుటుంబానికి అందని ద్రాక్షలా మారింది. ఆ కటిక చీకట్లో వారికి ఆశా కిరణంగా కనిపించారు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. కన్నీళ్ళతో తమ బిడ్డ ప్రాణాలు కాపాడమని వారు వేడుకున్నప్పుడు ఒక ప్రజా ప్రతినిధిగా కాకుండా ఒక మానవతావాదిగా ఒక కన్న తండ్రిగా ఏలూరి సాంబశివరావు హృదయం ద్రవించి పోయింది.బిడ్డ పరిస్థితి ఎంత విషమంగా ఉందో తెలుసుకొని ఆయన క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి ముఖ్య మంత్రి సహాయ నిది సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5,02,838 ల ఎల్‌ఓసి మంజూరు చేయించారు. రాష్ట్ర ఆర్థిక స్థితి కష్టాలలో ఉన్నా ఇలా ఎంతో మంది పేద ప్రజలకు అత్యవసర వైద్య కోసం కొన్ని కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయించిన గొప్ప మానవతావాది ఏలూరి సాంబశివరావు .ఆసుపత్రిలో ఆ చిన్నారి ఇంకా సీరియస్ కండిషన్లోనే ఉంది .

ప్రతిక్షణం ప్రాణంతో పోరాడుతుంది....

కానీ ఆ పోరాటంలో ఆ పేద దంపతులు ఒంటరి వారు కాదు, మీ బిడ్డ కాపాడే బాధ్యత నాది అని అంటూ ఎమ్మెల్యే గారు ఇచ్చిన కొండంత భరోసా ఆ కుటుంబానికి నరకప్రాయమైన సమయంలో పెద్దదిక్కుగా నిలిచింది. ఆ పసిప్రాణాన్ని కాపాడుకోవడం కోసం అంతలా తపిస్తున్న ఎమ్మెల్యే మానవత్వానికి నియోజకవర్గ ప్రజలు చేతులు ఎత్తి మొక్కుతున్నారు.

## శ్రీశైలం రిజర్వాయర్‌లోని నీటి వినియోగంలో తాగు, సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 18)




జలవనరుల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్‌ను లేఖ ద్వారా కోరిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి శ్రీశైలం జలాశయంలో ప్రస్తుత నీటి మట్టం సుమారు 876.5 అడుగులుగా ఉండగా, 170.6 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. మరో వైపు జలాశయానికి వచ్చే వరద ప్రవాహం భారీగా తగ్గింది. ఇన్ ఫ్లో తగ్గినప్పటికీ, తెలంగాణ జెన్‌కో రోజువారీగా సుమారు 40,955 క్యూసెక్కుల నీటితో భారీగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ఆందోళనకరమన్నారు. విద్యుత్ ఉత్పత్తికి నీటిని వినియోగిస్తే జలాశయ మట్టం 854 అడుగులకు పడిపోతుందన్నారు. ఆ స్థాయికి చేరుకుంటే నీటిని తోడడం అసాధ్యమై, తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడతాయన్నారు. తెలుగు గంగ, కేసీ కెనాల్, జీఎన్ఎస్ఎస్ వంటి ప్రధాన తాగునీటి, సాగునీటి వ్యవస్థలకు నీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణ తాగునీటి అవసరాల కోసం కుందూ నదికి కనీసం 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్నారు. శ్రీశైలం జలాశయంలో వరద ప్రవాహం మెరుగయ్యే వరకు విద్యుత్ ఉత్పత్తిని నియంత్రించాలి లేదా తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. గోరకల్లు, వెలిగోడు రిజర్వాయర్లకు నీటి ప్రవాహాన్ని పెంచి, ఆధారిత ప్రాంతాలను ఆదుకోవాలని చెప్పారు. జీఎన్ఎస్ఎస్, తెలుగు గంగ, కేసీ కెనాల్ పరిధిలోని గండికోట, మైలవరం, సీబీఆర్, పైడిపాలెం, సర్వరాయ సాగర్, వామికొండ, బ్రహ్మ సాగర్, సోమశిల తదితర రిజర్వాయర్లను నీరు అందుబాటులోకి రాగానే నింపడానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసారు.



## పర్చూరు నియోజకవర్గం బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో విలీనం

### కృషి చేసిన చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 18)

పర్చూరు నియోజకవర్గాన్ని బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (బావుడా) పరిధిలోకి చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 194 ద్వారా ఆగస్టు 17న ఈ ఉత్తర్వులను వెలువరించింది. బావుడా అభివృద్ధి ప్రాంతాన్ని పునర్వ్యవస్థీకరిస్తూ, ఇప్పటికే ఉన్న 14 మండలాలు, 2 పట్టణ స్థానిక సంస్థల పరిధికి అదనంగా ఒక పురపాలక సంస్థతో పాటు ఎనిమిది మండలాలను చేర్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో పునర్వ్యవస్థీకరించిన బావుడా పరిధి మూడు పట్టణ స్థానిక సంస్థలు, 17 పూర్తి మండలాలు, 170 రెవెన్యూ గ్రామాలతో 2,479.16 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి చేరింది. ఈ కొత్త జాబితాలో పర్చూరు మండలంతో పాటు బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం, రేపల్లె, చెరుకుపల్లి, నిజాంపట్నం, నాగరం, చీరాల, వేటపాలెం, చినగంజాం, ఇంకొల్లు, కారంచేడు, మార్టూరు, యద్దనపూడి మండలాలతో పాటు గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు, కాకుమాను మండలాలు కూడా చోటు దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో పర్చూరు నియోజకవర్గాన్ని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి తీసుకురావడం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన బాడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చైర్మన్ చూపిన చొరవను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. పర్చూరు మండలం బావుడా పరిధిలోకి రావడంతో ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని, ప్రజలకు మెరుగైన పట్టణ ప్రణాళిక సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం నియోజకవర్గ భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలి

**కరువు కోరల్లో ప్రకాశం.. ఆదుకోవాల్సిన సర్కారు**

**60 శాతానికిపైగా వర్షపాత లోటు**

**7.56 శాతానికే ఖరీఫ్ సాగు**

**పశుగ్రాసం, తాగునీటి కొరతతో పాడి రైతుల విలవిల**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

ప్రకాశం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 60 శాతానికిపైగా లోటు ఉన్నట్లు వాతావరణ పరిస్థితులు వెల్లడిస్తున్నాయని మాబు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు ఒకటిరెండు ప్రాంతాల్లో అడపాదడపా వర్షాలు మినహా ఎక్కడా సాధారణ స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదన్నారు. దీంతో రైతులు ఖరీఫ్ సాగుపై ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**7.56 శాతానికే ఖరీఫ్ సాగు...**

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1,39,435 ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 10,545 ఎకరాల్లోనే సాగు జరిగిందని తెలిపారు. ఇది సాధారణ సాగు విస్తీర్ణంలో కేవలం 7.56 శాతం మాత్రమేనన్నారు. వరి సాగు పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఖరీఫ్ లో 25,355 ఎకరాల్లో వరి సాగు కావాల్సి ఉండగా కేవలం 3,857 ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆహార ధాన్యాల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఇతర పంటల సాగు పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదన్నారు.

**పశుగ్రాసం.. నీటి కొరత....**

వర్షాభావం వ్యవసాయంతో పాటు పశుపోషణపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని మాబు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఏర్పడిందని, పాడి రైతులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, బావులు, పంట కాలువలు సహా నీటి వనరులు అడుగంటడంతో పశువులకు మేత, నీరు లభించని పరిస్థితి ఏర్పడిందన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారులు చిన్న జీవాలకు తాగునీరు అందించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే పశుగ్రాసం సరఫరా చేయడంతోపాటు గ్రామాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా పశువులు, గొర్రెలు, మేకలకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు.

**కూలీలకు ఉపాధి కల్పించాలి....**

వర్షాలు లేక వ్యవసాయ పనులు లేకపోవడంతో గ్రామీణ వ్యవసాయ కూలీల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని పేర్కొన్నారు .కొత్త ఉపాధి హామీ నత్తనడకన సాగుతున్నాయని మాబు తెలిపారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి పని కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రైతులు, వ్యవసాయ కూలీలు, పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం కొనసాగించాలని ఎస్‌కె మాబు కోరారు.

## పేకాట ఆడుతున్న ఇద్దరు అరెస్టు



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 18)**

మండలంలోని గాజులపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారి పై ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండి రూ.2100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పెండింగ్, జీతాల కోసం డీఈవోను కలిసిన ఆర్ఎంటిలు త్వరలో చెల్లిస్తామని డిఇఓ







**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 18)**

చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్న సిఆర్ఎంటిలు రెండు నెలల నుండి జీతాలు చేతికి అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మార్కాపురం జిల్లా సిఆర్ఎంటి యూనియన్ అధ్యక్షులు గోసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావును కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డిఇఓ సుబ్బారావు సిఆర్ఎంటిలతో మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఓఎస్‌సి సర్వే కార్యక్రమంలో సిఆర్ఎంటిలు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారిని అభినందించారు. అంతేకాక విద్యాపరంగా భవిష్యత్తులో ఏ కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొని విద్యా రంగానికి మంచి పేరుతేవాలని ఆయన వారిని కోరారు. పెండింగ్లో ఉన్న రెండు నెలల జీతాలను రెండు రోజులలో మీకు చెల్లించడం జరుగుతుందని ఆయన వారితో అన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో దుర్గారావు, శివ శంకరరెడ్డి, ఎస్ కే భాష, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకోవాలి కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలి

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**

**ఏఐటీయూసీ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామ అంకయ్య డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాల స్థానంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామా అంకయ్య డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ కేంద్ర సమితి పిలుపుమేరకు స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టంగుటూరి ప్రభాకర్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికులు సంఘం ఏర్పాటు చేసుకుని హక్కును, పని గంటలను, సమ్మె చేసే హక్కును, ఉద్యోగ భద్రతను కోల్పోతున్నారని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర మెడలు వంచి నాలుగు లేబర్ కోడ్ లు వెనక్కి తీసుకునే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని తిరిగి అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కె హనుమంతరావు, బేవరిస్ కార్పొరేషన్ రాష్ట్ర నాయకులు లోకేష్, ఇన్సాఫ్ నాయకులు ఎస్సీ సాలర్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కారుమూడి నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ముఠా నాయకులూ హనుమంతరావు, రిమ్స్ సెక్యూరిటీ యూనియన్ నాయకులు సుబ్బారావు, ఎస్ పోలేరయ్య, ఆర్టీసీ ముఠా నాయకులు గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.





## కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బద్వేల్ ఆర్డీవోకి మర్యాదపూర్వక సత్కారం

**బద్వేల్ సిఐ రామకృష్ణ, ఎస్ఐలను కలిసిన జిల్లా కమిటీ**







**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 18)**

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, తుమ్మల పెంట సురేష్ బాబు, మెడికల్ కమిటీ చైర్మన్ దర్శి సుబ్బరాజా, వాణిజ్య విభాగం జిల్లా వైస్ చైర్మన్ యాదాల్ల కృష్ణమూర్తి, మీడియా కమిటీ వైస్ చైర్మన్ మెంటా వెంకట నాగేంద్ర, జిల్లా జాయింట్ సెక్రెటరీ జొన్నలగడ్డ సుధాకర్, రాష్ట్ర యువజన సంఘం సెక్రటరీ తుమ్మలపెంట సుప్ర శ్రీకర్, స్టేట్ యువజన సంఘం నెంబర్ గాజులపల్లె నరసింహ, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ జూటూరు సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఃఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ అలాగే బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ ఎస్ఐ రంగారావులను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి పై ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. అలాగే బద్వేల్ పట్టణ సిఐ రామకృష్ణకు ఏమైనా ఆర్యవైశ్య సమస్యలు ఉంటే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు జిల్లా కమిటీ సభ్యులు వారిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కులం కూడు పెట్టదు..మతం ప్రాణం పోయదు

**ఆపదలో ఉన్న వాడిని ఆదుకొనే మానవత్వమే నిజమైన దైవం**

**నిఖార్సయిన నిజానికి నిలువెత్తు రూపం ఎమ్మెల్యే ఏలూరి**



**(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, ఆగస్టు 18)**

రాజకీయాలు కులాలు,మతాల చుట్టూ తిరుగుతున్న నేటి సమాజంలో...మనుషుల ప్రాణాలకు,మానవతా విలువలకే తన మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు మరోసారి నిరూపించారు. యద్దనపూడి మండలం గన్నవరం గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన అల్లడి సలోమి (వయస్సు 65) అనే నిరుపేద మహిళ ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధితో పోరాడుతుంది.రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి క్యాన్సర్ వ్యాది ఒక మహమ్మారిగా మారింది. వైద్య ఖర్చులు లక్షలు దాటుతుంటే, చేతిలో చిల్లిగవ్వ లేని ఆ కుటుంబం ఏమీ పాలుపోని స్తితిలో ఆ గ్రామ నాయకుల ద్వారా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని ఆశ్రయించింది. సలోమి దీనస్తితిని గుర్తించిన ఏలూరి సాంబశివరావు కుల, మతాల పట్టింపులను పక్కన పెట్టి కేవలం మానవత్వమే నా కులం,ప్రజా సేవే నా మతం అన్నట్లుగా తక్షణమే స్పందించి తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ ప్రత్యేక విభాగ సిబ్బంది ద్వారా వారికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రాష్ట్ర ఆర్ధిక పరిస్తితి అంతంతమాత్రంగా ఉన్నా సరే ముఖ్య మంత్రి సహాయనిధి నుండి ఏకంగా రూ.5,01,644ల ఎల్ఓసి తెప్పించి బాధిత కుటుంబం చేతిలో పెట్టారు. ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. సమాజంలో కులాలు, మతాలు పేరుతో గోడలు కడుతున్న ఈ రోజుల్లో ఒక పేద దళిత మహిళ ప్రాణాలు కాపాడటానికి తానే ఒక పెద్ద దిక్కుగా నిలిచి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం చేయించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గొప్ప మనస్సుకు గన్నవరం ఎస్సీ కాలనీ సంఘస్తులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, దీనజన సేవలో తరించాలని ఏసు నామమున

# 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ గేమ్స్

2026లో పోటీలలో పతకం సాధించిన కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

భవిష్యత్తు పోటీలలో కూడా సత్తా చాటి రాష్ట్ర పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలి

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జీఎంసీ బయో ఇండోర్ స్టేడియంలో జూలై 23 నుంచి 30 వరకు నిర్వహించిన 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్–2026 పోటీల్లో భాగంగా జరిగిన పెన్‌కక్ సిలట్ 80–85 కేజీల విభాగంలో గోల్డ్ పతకం (ప్రధమ స్థానం) సాధించిన డిఎన్‌బి రత్నబాబు (గోపి) ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ఒకవైపు పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తూనే, మరోవైపు క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ జాతీయ స్థాయిలో పతాకం సాధించడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది జాతీయ స్థాయిలో గోల్డ్ పతాకం సాధించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జరిగే పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. డిసెంబర్ నెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న ప్రపంచ పోలీస్ క్రీడా పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

# రోడ్డు సేఫ్టీ టీమ్ డెమోను విజయవంతంగా నిర్వహించిన వివిధ శాఖల అధికారులు

సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

ఆగస్టు 15న నిర్వహించిన రోడ్డు సేఫ్టీ టీమ్ డెమోలో సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బంది, 108 సిబ్బంది, ఆర్టీఏ అధికారులు, నేషనల్ హైవే సిబ్బంది 1033 అంబులెన్స్, అగ్నిమాపక శాఖ అధికారులు మరియు సిబ్బందిని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు వివిధ శాఖలు సమన్వయంతో వేగంగా స్పందించి బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టే లక్ష్యంతో 4జు కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా పోలీసులు చేపట్టారు. ఆగస్టు 15న నిర్వహించిన డెమోలో సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్, 108, ఆర్టీఏ, నేషనల్ హైవే, ఫైర్ తదితర శాఖలు ఏ విధంగా స్పందించాలి, బాధితులకు ఏ విధంగా సత్వర సహాయం అందించాలి అనే అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాద సమయంలో ప్రతి నిమిషం ఎంతో విలువైనదని, అన్ని శాఖలు సమన్వయంతో వేగంగా స్పందించడం ద్వారా ప్రమాద బాధితులకు సకాలంలో మెరుగైన సహాయం అందించవచ్చని తెలిపారు. 4జు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు ఇదే సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆగస్టు 15న నిర్వహించిన డెమోను విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరినీ జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ జగదీష్, కె రామచంద్రరావు, ఎస్ఐలు బ్రహ్మనాయుడు, రాజేష్, కోటేశ్వరరావు, అంజిరెడ్డి, మాల్యాద్రి, సిబ్బంది, డెమోలో పాల్గొన్న సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రసాదం, టీ పేరుతో నమ్మించి చోరీ దంపతుల అరెస్ట్

## రూ.26.50 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

అద్దెకు ఉంటున్న ఇంట్లో ఓ ఇంటి యజమానురాలిని నమ్మించి, దేవుడి ప్రసాదం ఇస్తామని పిలిచి చాకచక్యంగా దొంగతనానికి పాల్పడిన భార్యాభర్తలను ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.24.50 లక్షల విలువైన 175 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2 లక్షల విలువైన 850 గ్రాముల వెండి వస్తువులు మొత్తం రూ.26,50,000ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని దేవుడిచెరువు వద్ద వేలాయుదం రమణమ్మ ఇంట్లోని కింది పోర్షన్‌లో నిందితులు బండారు వెంకట నారాయణ వరప్రసాద్, ఉప్పుతోళ్ళ మహాలక్ష్మి గత రెండు నెలలుగా అద్దెకు ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ తాళలేక ఈ దంపతులు చోరీకి పథకం వేశారు. నిందితులు దేవుడి ప్రసాదం ఇస్తామని చెప్పి పైన ఉన్న రమణమ్మను క్రిందికి పిలిచారు. ప్రసాదం తింటుండగా, భార్య మహాలక్ష్మి టీ పొడి తెస్తానని బయటకు వెళ్లినట్లు నటించి పైన ఉన్న రమణమ్మ ఇంట్లోకి ప్రవేశించింది. బెడ్‌రూమ్‌లోని బీరువా లాకర్ తెరిచి అందులోని బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించి భర్తకు ఇచ్చి దాచమని చెప్పింది. మరుసటి రోజే ఇద్దరూ హైదరాబాద్ పారిపోయారు. ఆగస్టు 18న నిందితులు తిరిగి ఒంగోలుకు చేరుకుని కొప్పోలు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కూర్చుని ఉండగా, పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఒంగోలు వన్ టౌన్ సీఐ కే వెంకటేశ్వరావు, సిబ్బంది నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 175 గ్రాముల బంగారం, 850 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్పెషల్ టీమ్స్ ఏర్పడి సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించారు. ప్రతిభ చూపిన సీఐలు కే వెంకటేశ్వరరావు, కే కమలాకర్, ఏఎస్ఐ సురేష్, ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇల్లు అద్దెకు ఇచ్చే ముందే వారి పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు తీసుకుని సరి చూసుకోవాలన్నారు. ఇంట్లో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆకలితో ఉన్నవాడి కళ్లలో కన్నీరు మన ప్లేట్‌లో వృథా ఎందుకు?

## ఆహారాన్ని దుర్వినియోగం చేయకండి

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 18)

కంభం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఉన్న మసీదు బయట కనిపించిన ఓ దృశ్యం ప్రతి ఒక్కరి మనసును కదిలించేలా ఉంది. చేతిలో ఉన్న కొద్దిపాటి పచ్చడిని ఆకలితో ఆప్యాయంగా తింటున్న ఓ వ్యక్తి దృశ్యం... సమాజంలో ఒకవైపు ఆహారం వృథా అవుతుండగా, మరోవైపు ఒక్క ముద్ద అన్నం కోసం ఎదురుచూస్తున్న ఆకలి బాధను కళ్లకు కట్టినట్లు చూపించింది. ఒక ముద్ద అన్నం విలువ ఆకలితో ఉన్నవాడిని అడిగితే తెలుస్తుంది. ఒక గ్లాసు నీటి విలువ దాహంతో అలమటిస్తున్నవాడిని అడిగితే తెలుస్తుంది. ఒక్క పూట భోజనం కోసం ఎదురుచూసే పేదవాడి కళ్లలో ఆహారం విలువ కనిపిస్తుంది.

మనం వృధాగా పడేసే ఆహారం విలువ తెలుసుకోపెళ్లిళ్లు, విందులు, వేడుకల్లో అవసరానికి మించి ఆహారం వడ్డించుకోవడం, తిన్న తర్వాత మిగిలిన ఆహారాన్ని చెత్తలో పడేయడం మనకు సాధారణంగా కనిపించవచ్చు. కానీ అదే ఆహారం కోసం ఎక్కడో ఒక కుటుంబం ఆకలితో అలమటిస్తుండవచ్చు. మన ప్లేట్‌లో మిగిలే ప్రతి మెతుకు వెనుక రైతు చెమట ఉంది. కూలీ కష్టం ఉంది. ప్రకృతి ప్రసాదం ఉంది. ఆహారాన్ని వృథా చేయడం అంటే కేవలం అన్నాన్ని చెత్తలో పడేయడం కాదు; దాని వెనుక ఉన్న శ్రమను, ఆకలితో ఉన్న మనిషి అవసరాన్ని నిర్లక్ష్యం చేయడమే. ఇకనైనా అవసరమైనంత మాత్రమే వడ్డించుకుందాం. మిగిలిన ఆహారాన్ని వృథా చేయకుండా అవసరమైన వారికి అందిద్దాం. మనం చేసే చిన్న మార్పు ఇంకొకరి ఆకలి తీర్చగలదు.

### ఆకలి కంటే పెద్ద బాధ లేదు...

ఆకలితో ఉన్నవాడి ముందే ఆహారాన్ని వృథా చేయడం కంటే పెద్ద నిర్లక్ష్యం లేదు. ఈ దృశ్యం చూసి ఒక్కరి మనసైనా మారితే... ఒక్క ప్లేట్ ఆహారం వృథా కాకుండా ఆగితే... ఒక్క ఆకలి కడుపుకైనా అన్నం అందితే... ఈ సందేశం సార్థకమైనట్టే. ఆహారాన్ని గౌరవిద్దాం... రైతు కష్టాన్ని గుర్తిద్దాం... ఆకలితో ఉన్నవారికి అండగా నిలుద్దాం.





# మైదుకూరులో పేకాట రాయుళ్ల అరెస్ట్

## రూ.6,640 నగదు స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 18)

మైదుకూరు టౌన్‌లోని వెంకట సుబ్బయ్య కాలనీ వెలుపల కంపచెట్ల వద్ద అక్రమంగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను మైదుకూరు అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి, "మంగతాయి" (లోపల–బయట) పేకాట ఆడుతున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నిందితుల వద్ద నుంచి రూ.6,640 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని, ఏపి గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో అసుపతీ రవి, జగన్నాథం తిరుపాల్, జగన్నాథం మధు, అన్నవరం వెంకటేష్, బంత మధు మరియు శ్రీరాములు రామకృష్ణ ఉన్నారు.

### ఎస్ఐ వెంకటరమణ హెచ్చరిక

మైదుకూరు పట్టణ పరిధిలో పేకాట, మట్కా, గుట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలి, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# నగదు ఆశతో బావలు, అల్లుడి దాడి

## బాధితుడికి రక్తగాయాలు

## పోలీసులు కేసు నమోదు

## అర్బన్ సీఐ కె రమణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 18)

ఆర్థిక విభేదాల కారణంగా బావలు, వారి కుమారుడు కలిసి ఒక వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైదుకూరు అర్బన్ సీఐ కె రమణారెడ్డి తెలిపారు. బాధితుడు, పోలీసుల వివరాల ప్రకారం మైదుకూరు మండలం భీమలింగాయపల్లె గ్రామానికి చెందిన పఠాన్ హుసేన్ వల్లి (32) సౌదీలో డ్రైవర్‌గా పనిచేస్తూ వచ్చిన సంపాదనను మొదట్లో తన అక్కలకు పంపేవాడు. వివాహం తర్వాత సదరు డబ్బును తన భార్యకు పంపడం ప్రారంభించడంతో బావలకు, ఆయనకు మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఈనెల 17న సాయంత్రం 5:00 గంటల ప్రాంతంలో పెద్ద బావ మహబూబ్ పీర్, చిన్న బావ షరీఫ్, మరియు సలీంలు హుసేన్ వల్లి ఇంటికి వచ్చి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు తన వద్ద డబ్బు లేదని చెప్పడంతో ఆగ్రహానికి గురైన వారు నోటికి వచ్చినట్లు దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. సలీం ఇనుప రాడ్డుతో తలపై కొట్టగా తీవ్ర రక్తగాయమైంది. మహబూబ్ పీర్ చిన్న కత్తితో వీపుపై పొడవగా, షరీఫ్ గుండెలపై గుద్దాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు అడ్డుకోవడంతో వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. గాయపడిన హుసేన్ వల్లిని మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మంగళవారం బాధితుడు హుసేన్ వల్లి మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డిని కలిసి జరిగిన ఘటన పై ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేశామని, ఘటన పై సమగ్ర దర్యాప్తు జరిపి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె రమణారెడ్డి వెల్లడించారు.

# గంగాయపల్లిలో క్రైమ్ అవగాహన సదస్సు

## మహిళల రక్షణ, సైబర్ భద్రత పై మైదుకూరు ఎస్ఐ కత్తి వెంకట రమణ అవగాహన





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 18)

మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగాయపల్లి గ్రామంలో మంగళవారం ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మైదుకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కె వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ కె. వెంకటరమణ మాట్లాడుతూ, సమాజంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు పోలీసు సేవలను వినియోగించుకోవాలని, దిశ యాప్ మరియు హెల్ప్ లైన్ నంబర్ల ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం చెప్పారు. అనంతరం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. "డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. బ్యాంక్ ఖాతాల వివరాలు, ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోకూడదు. లాటరీలు, ఉద్యోగాల పేరుతో వచ్చే నకిలీ మెసేజ్‌లు అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి" అని స్పష్టం చేశారు. అలాగే రహదారి భద్రతపై మాట్లాడుతూ, ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల డ్రైవర్లు సీటు బెల్టు ధరించడం వల్ల ప్రమాదాల బారిన పడకుండా ప్రాణరక్షణ పొందుతారన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, గంగాయపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీకి నాణ్యతా ప్రమాణాలతో పరిష్కారం చూపాలి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 18)

పిజిఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీకి నాణ్యతా ప్రమాణాలతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. వివిధ అంశాల పై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలతో అర్జీలను పరిష్కరించక పోవడంతోనే పునరావృతం అవుతున్నాయని కలెక్టర్ చెప్పారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీజీ ఆర్ఎస్, ఐ.వి.ఆర్.ఎస్. పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా సమీక్షిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పరిష్కారమైన ప్రతి అర్జీకి సంబంధించిన అర్జీదారుడికి ఫోన్ కాల్స్ వెళ్తాయన్నారు. పరిష్కరించకుండానే పరిష్కారమైనట్లు చూపితే అలాంటి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. పీజీఆర్ఎస్ పై నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్క అర్జీదారుడికి న్యాయం చేయాలనే తాత్పర్యంతో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పునరావృతం అవుతున్న అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఒంగోలు ఆర్డిఓ కు 20 శాతం అర్జీలు పునరావృతం అవుతున్నాయని, అలాగే కందుకూరు ఆర్డీవో వద్ద అధికంగా నమోదవడంపై ఆరా తీశారు. డి ఆర్ ఓ వద్ద నాలుగు, జిల్లా పంచాయతీ అధికారి వద్ద నాలుగు, వివిధ శాఖలో నమోదవడంపై ప్రశ్నించారు. అధికారులు తమ పనితీరు మార్చుకోవాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుద్ధ్యంపై 65 శాతమే ఐ వి ఆర్ ఎస్ లో ప్రజా ఆమోదం నమోదు కావడంపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో చెత్త సేకరణ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయి చెత్త సేకరణ, పారిశుధ్యంపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్యం 61శాతమే ఉండడం ఏమిటని నిలదీశారు. గుంతల రహిత రహదారులపై 64 శాతమే సానుకూలత ఉందన్నారు. పారిశుద్ధ్యం పచ్చదనం పెంచాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం బాగుండాలి, ప్రజల నుంచి మంచి స్పందన లభించేలా అధికారులు పనిచేయాలన్నారు. తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం లేనందున, తాగునీటి సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో బోర్లు మరమ్మతు చేయాలని, వినియోగంలో లేని బోర్లను వినియోగంలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం గాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే విద్యుత్ సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ ఐ ఆర్ లో 1.96 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఓటర్లకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అద్దంకిలో 47% ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు సీఎం చంద్రబాబుకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఘనంగా ధన్యవాదాలు





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 18)

రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి కేబినెట్ సమావేశంలో కీలక, చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శాసనసభ ప్రాంగణంలో కలిసి, బీసీ ప్రజాప్రతినిధులతో కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం-కూటమి ప్రభుత్వం మొదటినుంచీ బీసీల వెన్నంటి నిలుస్తోందని కొనియాడారు. "బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక వంటివారు. గతంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతూ, స్థానిక సంస్థల్లో తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారు" అని కొనియాడారు. ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీల్లో వేలాది మంది బీసీ నాయకులకు రాజకీయ ప్రాతినిధ్యం, అధికారం లభిస్తుందని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం తీసుకున్న ఈ నిర్ణయం బీసీ వర్గాల నినాదాలకు లభించిన విజమని పేర్కొన్నారు. బీసీల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వానికి రాష్ట్రంలోని బీసీ ప్రజలందరూ, మైదుకూరు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు బీసీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం చంద్రబాబు నిర్ణయానికి మద్దతు తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న సంతమాగులూరు, బల్లికురవ ఎస్ఐ లపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయాలి

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 18)



అద్దంకి ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణా ఘటన పై ఐఏఎస్ అధికారిచే విచారణ జరిపించాలని కారులో గంజాయి తరలిస్తున్న సంతమాగులూరు బల్లికురవ ఎస్ఐలపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. అద్దంకిలో మంగళవారం అంబేద్కర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ బల్లికురవ గ్రానైట్ అక్రమ రవాణా కు సహకరించినందుకు ఏర్పాటు చేసిన మద్యం పార్టీలో పాల్గొని శంఖవరప్పాడు వద్ద జరిగిన కారు ప్రమాదంలో మద్యం బాటిల్లు, పెద్ద ఎత్తున డబ్బు గంజాయి తో సంతమాగులూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజులు ప్రజలకు పట్టు పడ్డారన్నారు. కానీ అంతలో అద్దంకి సీఐ సుబ్బరాజు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి మద్యం మత్తులో ఉన్న గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కారు నుండి ఎస్ఐలు ఇద్దరిని తప్పించారన్నారు. తెలుగుదేశం నాయకుడైన రాజేంద్ర కారులో ఎస్ఐలు ఇద్దరినీ పంపించారన్నారు. గంజాయి స్మగ్లింగ్ చేసే వారిని పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు పట్టుకుంటారు కానీ అద్దంకి ప్రాంతంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రానైట్ గని బల్లికురవ నుండి వస్తు కారు యాక్సిడెంట్ చేసి ప్రజలకు దొరికిపోయారన్నారు. తమ పోలీస్ అధికారులను రక్షించటానికి దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ ఖాకి కథలు చెప్పారన్నారు. ఎస్ఐలు ప్రయాణిస్తున్న కారులో దొరికిన డబ్బు, గంజాయి ఎవరివో, ఎక్కడివో చెప్పాలన్నారు. మద్యం బాటిళ్లు క్యూఆర్ కోడ్ ఆధారంగా ఏ షాపుల్లో కొన్నారో కూడా తేల్చాలన్నారు. ప్రతిపక్షాలను గంజాయి బ్యాచ్ అని హేళన చేస్తున్న ముఖ్యమంత్రి తన అనుచరుడైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి నియోజకవర్గంలో గంజాయి రవాణా చేస్తూ పట్టు పడటం పై స్పందించాలన్నారు. తులసి వనంలో గంజాయి మొక్కలు అంటారు కానీ ఖాకి వనంలో గంజాయి మొక్కలైన పోలీస్ అధికారుల పై ఎన్‌డిపిఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ కూడా పోలీస్ అధికారుల అనైతిక అక్రమ వసూళ్ల దందా ను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలన్నారు. గతంలో మార్కాపురంలో ఓఎస్‌డిగా పనిచేసిన సమైజాన్ రావు రైలులో దొంగతనాలు వేయించి రైళ్లలో దొంగతనాలు చేయించి ఎట్టకేలకు చిక్కి చివరకు వెళ్లి ఉద్యోగం కోల్పోయాడన్నారు చట్టాలను అమలు చేయవలసిన పోలీస్ అధికారులు యూనిఫామ్ ముసుగులో నేరాలకు పాల్పడటం కూటమి ప్రభుత్వ కలంకమన్నారు. బల్లికురవ గ్రానైట్ వ్యాపారుల గ్రానైట్ లోడులను ప్రభుత్వానికి పన్నులు కట్టకుండా ఎగవేసేందుకు సహకరిస్తున్న పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన మద్యం పార్టీ నుండి వస్తు శంఖవరప్పాడు వద్ద యాక్సిడెంట్ చేసి ముగ్గురుని గాయపరచి ప్రజలకు దొరికిపోయిన సంతమాగులూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజులను ఎన్‌డిపిఎస్ యాక్టు క్రింద అరెస్టు చేయాలని హోంమంత్రి అనితను నీలో నాగేందర్ రావు డిమాండ్ చేశారు. అలాగే గంజాయి అక్రమ రవాణా గ్రానైట్ అక్రమ వసూళ్లు పాత్రపై విచారణ జరిపించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్న కూటమి పాలనలో పోలీస్ అధికారుల అక్రమ వసూళ్ల దందా గంజాయి అక్రమ రవాణా లపై హైకోర్టులో ఫిల్ వేస్తామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, ఎర్రమల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 18)

మండలంలోని ఆత్మకూరు, మన్నేటికోట గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి డి. విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ ఐడీ కలిగి ఉండాలని, అట్టి ఐడీ కలిగిన వాళ్ళు మాత్రమే పీఎం కిసాన్, పంటల భీమా, దాన్యం కొనుగోలు, వ్యవసాయ యాత్రీకరణ, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు పొందుటకు అర్హులు అవుతారు కాబట్టి రైతులందరూ మీ భూమి వివరాలు, ఆధార్ కార్డు తీసుకొని మీ గ్రామం లోని రైతుసేవా కేంద్ర సిబ్బందిని కలిసి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీఏఏ, వీహెచ్ఏ అజయ్, ప్రియాంక, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది రమేష్, అరుణమ్మ, రాజేశ్వరి, సుధారాణి గ్రామ రైతులు పాల్గొన్నారు.




# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై చర్యలు తప్పవు పొట్టిశ్రీరాములు పార్క్‌ను పరిశుభ్రంగా ఉంచండి ఎస్ఐసిహెచ్ శివబసవరాజు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 18)

మండల కేంద్రమైన తర్లుపాడులోని బస్టాండ్, కేంద్రంలో గల అమరజీవి పొట్టి శ్రీరాములు పార్కును గ్రామ ఆర్యవైశ్యులు ఎంతో వ్య యప్రయాసలకు లోనై గ్రామ నడిబొడ్డులో ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసి అమరజీవిగా మిగిలిపోయిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసి, పార్కును సర్వాంగ సుందరంగా గ్రామ పంచాయితీ ఆమోదంతో ఆర్యవైశ్యసోదరులు తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఆ పార్కు ఆదరణకు నోచుకోకలేక, ఎలాంటి రక్షణ లేకపోవడంతో ఆ పార్కులో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. సమాచారంతెలుసుకున్న స్థానిక ఎస్ఐ సిహెచ్ శివబసవరాజు సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పార్కును పరిశీలించడం జరిగింది. అంతేగాక పక్కన ఉన్న తాగునీటి ట్యాంకు చుట్టు అపరిశుభ్రంగా చెత్తాచెదారం, మద్యం సేవించిన బాటిల్లు, మలవిసర్జన లాంటి వాటితో దుర్వాసన వెదజల్లుతున్న పార్కు పరిస్థితిని గమనించడం జరిగింది. జరుగుతున్న పరిస్థితులను గమనించిన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న పార్కులలో గాని, ప్రజలకు ఉపయోగపడే బహిరంగ ప్రదేశాలలో మల, మూత్రాలు విసర్జించడం కానీ, చెత్త, చదారంతో అపరిశుభ్రతకు, అసాంఘిక కార్యకలాపాలకు, మద్యం సేవిస్తున్నట్టు తెలిసిన ఎడల, ఇలాంటి కార్య కలాపాలు పునరావృతం కాకూడదన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీహరి మాట్లాడుతూ ఎస్ఐ చెప్పినట్లుగా ఎవరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినట్లయితే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు, భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, శ్రీశైలం వాసవి సముదాయ సత్రం కార్యదర్శి పోలేపల్లి జనార్ధనరావు, మండల ఆర్యవైశ్య నాయకులు దోగిపర్తి మల్లికార్జునరావు, కాదంశెట్టి సుబ్బారావు, చెక్కా బాలురంగం, జవ్వాజి వెంకటేశ్వర్లు, గునుపూడి వెంకటేశ్వర్లు, బి రామకృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులపై కళాజాత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 18)




ఈ నెల 18వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో మార్కాపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన పాటలు రూపంలో కళాజాత బృందం ప్రదర్శించారు.



ముఖ్యంగా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి విచ్చలవిడి శృంగారం వల్ల, కలుషితమైన సూదులు సిరంజి వలన రక్త మార్పిడి వలన ముఖ్యంగా ఈ వ్యాధి వస్తుంది. ఎయిడ్స్ వ్యాధి అనగానే మరణం కాదు వ్యాధిగ్రస్తులు సరైన చికిత్స తీసుకుంటే అందరిలాగా ఆరోగ్యంగా సాధారణంగా జీవితం గడపవచ్చని ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి మార్కాపురం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కె రాహుల్ తెలియజేసే మార్కాపురం జిల్లాలో ఈ విస్తృత అవగాహన కార్యక్రమం ఈ నెల 11 నుండి ప్రారంభమైందని రెండు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతోందని తెలియ చేసిరి ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని అవసరమైనప్పుడు దగ్గర్లో ఉండే ప్రభుత్వ హాస్పిటల్స్ లో హెచ్ఐవి, ఎయిడ్స్ సంబంధించిన రక్త పరీక్షలు చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కే రాహుల్ , కళాజాత బృందం ఎంవి విజయభాస్కర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, శ్రీ రామాంజనేయులు సబ్ యూనిట్ ఆఫీసర్ హెల్త్ అసిస్టెంట్స్ రామకృష్ణ, నాగరాజు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది బాబురావు శ్రీనివాస్, రమణయ్య, ఇతర సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పెండింగ్ అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

## రెవెన్యూ సేవల పురోగతి పై సమీక్ష

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 18)

ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించడంతో పాటు పెండింగ్ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని మండలాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో రెవెన్యూ, ప్రజా సేవలకు సంబంధించి 12 ప్రధాన ప్రమాణికాల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ డాక్టర్ నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా రిజిస్ట్రార్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, భూసర్వే పునఃపరిశీలన, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూముల బదలాయింపులు, 22 ఏ కేసులు, చుక్కల భూములు, భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, ఇతర సామూహిక సమస్యలు, జెడ్వెచ్‌డీసీ భూములు, ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులు, భూముల డిజిటలీకరణ తదితర అంశాలపై మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు. సమావేశంలో చర్చించిన అంశాల జాబితాలో ప్రజా ఫిర్యాదులు, పునఃసర్వే, 22ఏ కేసులు, భూసేకరణ, భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, జెడ్వెచ్‌డీసీ, డిజిటలీకరణ తదితర అంశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సేవలకు సంబంధించిన 12 ప్రధాన అంశాలపై ప్రతి నెలా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి, పురోగతిని పరిశీలిస్తామన్నారు. జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న దశలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పునఃసర్వేకు అనుకూలమైన 710 గ్రామాలు ఉండగా, వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నట్లు సమావేశ నివేదికలో పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కేవలం పరిష్కరించినట్లు చూపకుండా ఫిర్యాదుదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంపై సమావేశ నివేదికలో ముందస్తు, అనంతర పరిశీలనల వివరాలను కూడా నమోదు చేశారు. 22ఏ జాబితాలో తప్పుగా నమోదైన భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దాలని, అర్హులైన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని తప్పు నమోదులను తొలగించడం ద్వారా 432 మందికి సంబంధించిన 674.79 ఎకరాల భూములకు పరిష్కారం లభించినట్లు తెలిపారు. జెడ్ హెచ్డీసీ భూములకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన లోపాలను వెంటనే సరిచేసి పంపాలని సూచించారు. సంబంధిత ప్రతిపాదనల్లో కుల ధ్రువపత్రాలు, కుటుంబ సభ్యుల సమ్మతి, ఇతర పత్రాల లోపాలను గుర్తించి త్వరగా సరిచేయాలని ఇప్పటికే సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు అంశాల్లో పెండింగ్ ప్రతిపాదనలను వేగంగా పరిష్కరించి, అవసరమైన నివేదికలను ఉన్నతాధికారులకు సకాలంలో పంపాలని కలెక్టర్ ఆదేశించారు. రాజోలి జలాశయ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణలో పరిహారం చెల్లింపుల కోసం నిధుల అవసరంపై ప్రతిపాదన ప్రభుత్వానికి పంపిన వివరాలను కూడా సమావేశంలో పరిశీలించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల ప్రక్రియలో అర్హులైన వారికి త్వరితగతిన పాస్‌పుస్తకాలు అందేలా, అవసరమైన మార్పులు, సవరణలు, వారసత్వ మార్పులు, ఉపవిభజనలు, డిజిటల్ సంతకాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పాస్‌పుస్తకాల ప్రక్రియకు సంబంధించి మండలాల వారీగా పురోగతి, పెండింగ్ వివరాలను పరిశీలించారు. పీజీఆర్ఎస్‌పై సమీక్షిస్తూ, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించిన అర్జీలను ముందస్తు, అనంతర పరిశీలనలకు లోబరచి, ఫిర్యాదుదారుల సంతృప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్‌పై సమీక్షిస్తూ, రెవెన్యూ సేవలు, పునఃసర్వే తదితర అంశాలపై ప్రజల నుంచి అందుతున్న అభిప్రాయాలను నిరంతరం పరిశీలించాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వస్తున్న ప్రతికూల స్పందనలకు కారణాలను గుర్తించి సరిదిద్దాలని కలెక్టర్ సూచించారు. అన్ని రెవెన్యూ సేవల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన సేవలు నిర్ణీత సమయంలో అందేలా సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తదుపరి నెలవారీ సమీక్ష నాటికి స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు హాజరై తమ పరిధిలోని ప్రజా సేవల పురోగతి, పెండింగ్ అంశాల వివరాలను సమర్పించారు.





# మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి సీఎం చంద్రబాబు సానుకూల స్పందన

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 18)



మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008లో ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ తాత్కాలిక టిన్ షెడ్లలోనే కొనసాగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, పరిపాలనా విభాగం, అధ్యాపకుల గదులు, ఐసీటీ సదుపాయాలు, పరీక్షా గదులు, విద్యార్థుల మౌలిక సదుపాయాలతో కూడిన ఆధునిక శాశ్వత భవనం నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందన పట్ల ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం నిర్మాణం పూర్తయితే మైదుకూరు నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యలో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 18 ఏళ్లుగా తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం కల్పించడం నా ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూల స్పందనతో ఈ చిరకాల సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ఉంది అని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.

# విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి అర్బన్ సీఐ రమణారెడ్డికి బాధితుడి ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 18)

నకు విడాకులు ఇవ్వకుండా, అనుమతి లేకుండా మరొక వ్యక్తితో కలిసి ఉంటూ వివాహం చేసుకున్న భార్యపై, అలాగే ఆమెకు సహకరించిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు మైదుకూరు అర్బన్ సి.ఐ కె రమణారెడ్డికి ఫిర్యాదు చేశాడు. బాధితుడు మరియు పోలీసుల వివరాల ప్రకారం మైదుకూరు టౌన్, రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన కాకిమాను వెంకట సురేష్ (25)కి పల్నాడు జిల్లా ఈపూరు మండలం చిన్న కొండాయపల్లికి చెందిన ప్రవల్లికతో 2022లో పెద్దల సమక్షంలో వివాహమైంది. రెండేళ్ల పాటు వీరి సంసారం అన్యోన్యంగా సాగింది. అయితే, ప్రవల్లిక తన భర్త సమీప బంధువైన తిరువయిపాటి సందీప్ (25)తో అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయం తెలియడంతో భర్త, ఆయన తల్లిదండ్రులు ఆమెను మందలించారు. దీంతో మనసులో పగ పెంచుకున్న ప్రవల్లిక కాపురం చేయకుండా వెళ్లిపోయింది. కాగా, ఈనెల 18న ప్రవల్లిక తన మొదటి భర్త వెంకట సురేష్‌కు విడాకులు ఇవ్వకుండానే చట్టవిరుద్ధంగా సందీప్‌ను పెళ్లి చేసుకుని కడపలో నివాసముంటున్నట్లు తెలిసింది. దీంతో బాధితుడు మైదుకూరు అర్బన్ సీఐ కె రమణారెడ్డిని కలిసి న్యాయం చేయాలని ఫిర్యాదు సమర్పించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు, తదుపరి దర్యాప్తు వేగవంతం చేస్తామని సీఐ రమణారెడ్డి తెలిపారు.

# వేంపల్లి పోలీస్ స్టేషన్‌లో పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 18)

వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లి పోలీస్ స్టేషన్‌లో పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ప్రారంభించారు. వేంపల్లి పట్టణ వ్యాప్తంగా నేరాల నియంత్రణ ట్రాఫిక్ పర్యవేక్షణ మరియు మహిళల భద్రత








కోసం వివిధ ప్రాంతాల్లో మొత్తం 44 అత్యాధునిక ఏఎన్‌పీఆర్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్‌లో అందుబాటులోకి తెచ్చిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటల పాటు పట్టణంలో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు సీసీ కెమెరాల పనితీరు మరియు భద్రతా విషయాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్ రూమ్ కు సహకరించిన వేంపల్లికి చెందిన కొంతమంది ప్రముఖులను, దాతలను ఎస్పీ ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్ సుధాకర్, పులివెందుల డీఎస్పీ బుక్కె మురళీ నాయక్, వేంపల్లి సీఐ నరసింహులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు పొంగళ్ళు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 18)

పొన్నలూరులో వెలసి ఉన్న గ్రామదేవతలు గంగమ్మ,పోలేరమ్మకు, మా లచ్చమ్మ లకు మంగళవారం గ్రామపొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. మేళతాలాలు, మంగళ వాయిద్యాలతో గ్రామస్థులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని పొంగళ్లు పొంగించి నైవేద్యంగా అర్పించారు. అమ్మవారికి



ప్రత్యేక పూల అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

## జూడాలకు ఐఎంఏ సంఘీభావం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

గత తొమ్మిది రోజులుగా తమ కోరికల సాధనకై ఆందోళన నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంఘీభావం తెలియజేసింది. ఐఎంఏ స్టేట్ ఉపాధ్యక్షులు డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి, తేతు సంయుక్త కార్యదర్శి డాక్టర్ జాలాది మణిబాబు, ఒంగోలు నగర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య నాయుడు, కోశాధికారి కె సుధాకర్, ఉపాధ్యక్షులు డాక్టర్ జాకబ్ జకరయ్య, డాక్టర్ మస్తాన్ భాష, డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ నటరాజ్, డాక్టర్ సమయ ఖాన్ జూనియర్ డాక్టర్ల నిరసన కార్యక్రమంలో పాల్గొని జూనియర్ డాక్టర్స్ అధ్యక్షులు డాక్టర్ భార్గవ్ సాయి, కార్యదర్శి డాక్టర్ క్రిసిసి ఖాన్, ఉపాధ్యక్షులు డాక్టర్ ఫైజా ఖాన్ లకు ధైర్యం చెప్పి, జిలే నిరాహార దీక్షలలో పాల్గొని భరోసా ఇచ్చారు. నిరాహార దీక్షలలో డాక్టర్ హేమంత్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ వరుణ్, డాక్టర్ ప్రదీప్ డాక్టర్ ఉదయ్, డాక్టర్ పెన్నా కుమార్, డాక్టర్ కల్పన, డాక్టర్ మౌళి, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ పవన్ పాల్గొన్నారు. వీరిని బలపరుస్తుంది జూనియర్ డాక్టర్లు అందరూ పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సహితమైన మూడు డిమాండ్లను పరిష్కరించాలని ముక్తకంఠంతో నినాదాలు చేశారు.

## గాయత్రి గోపీచంద్‌కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 18)



బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పుల్లెల గాయత్రి గోపీచంద్‌కు కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించిన నేపథ్యంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దిగ్గజ కోచ్ పుల్లెల గోపీచంద్ తనయురాలిగా గాయత్రి తనదైన ప్రతిభతో దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. త్రిసా జాలీతో కలిసి మహిళల డబుల్స్ విభాగంలో ఆమె సాధించిన విజయాలు యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. గాయత్రి భవిష్యత్తు మరిన్ని విజయాలతో ప్రకాశించాలని ఆకాంక్షించారు.